ఎమ్మెల్సీ బొత్సను కలిసిన ధర్మాన కృష్ణదాస్

విశాలాంధ్ర-నరసన్నపేట: ఉత్తరాంధ్ర స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఏకగ్రీవంగా ఎన్నికైన రాష్ట్ర మాజీ మంత్రి, బొత్స సత్యన్నారాయణను నరసన్నపేట మాజీ ఎమ్మెల్యే, వైసిపి జిల్లా అధ్యక్షులు, ధర్మాన కృష్ణదాస్ శనివారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కృష్ణదాస్ పుష్పగుచ్ఛాన్ని ఎమ్మెల్సీ, సత్యన్నారాయణకు అందచేసి, అభినందనలు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో వైసిపి ప్రతినిధులు, పేరాడ తిలక్, రెడ్డి శాంతి, పిరియా విజయ, కరిమి రాజేశ్వరరావు, పిరియా సాయిరాజ్, అంధవరపు సూరిబాబు తదితరులు పాల్గొన్నారు.

కోల్‌కొత్తా ఘటనపై వైద్యుల నిరసన

అత్యాచార దోషులను కఠినంగా శిక్షించాలి



విశాలాంధ్ర-పలాస: కలకత్తా వైద్యురాలు మౌమిత దేబనాథ్ అత్యాచార, హత్య ఘటన మరో నిర్భయ సంఘటన తలపిస్తుందని పలాస ప్రభుత్వ వైద్యులు డా. చిన్నం నాయుడు అన్నారు. శనివారం పలాస జీడి బొమ్మ వద్ద ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులు సిబ్బంది నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోస్టుమార్టం నివేదిక ప్రకారం వైద్యురాలపై సామూహిక అత్యా చారానికి పాల్పడి ఆమెను అతి కిరాతకంగా చంపినట్లు స్పష్టమవుతుందన్నారు. హంతకులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ వైద్యులు రఘురాం, కిరణ్, సుశీల, గీతా రాణి లతోపాటు సిబ్బంది పాల్గొన్నారు.

ప్రభుత్వ వైద్యురాలి అత్యాచారానికి వ్యతిరేకంగా నిరసన

టెక్కలి: ప్రభుత్వ వైద్యురాలపై హత్యాచారానికి వ్యతిరేకంగా టెక్కలి బిజెపి కార్యాలయంలో శనివారం బిజెపి నాయకులు నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కోల్కతాలోని జూనియర్ డాక్టర్ పై అత్యాచార ఘటన మరో నిర్భయ కేసును తలపించిందని అన్నారు. దోసులను తక్షణమే అరెస్టు చేసి కఠినంగా శిక్షాలని డిమాండ్ చేశారు. ఈ అత్యాచారం విషయంలో పశ్చిమ బెంగాల్ ప్రభుత్వం వ్యవహరించిన తీరు అసంబద్ధంగా ఉందిని, ముఖ్యమంత్రి మమత బెనర్జీ సరిగా స్పందించలేదుని, ఈ ఘటన మమతా నైతిక బాధ్యత వహించాలని ప్రభుత్వం తరపున కిరాయి వాలంటీర్లే దీనికి బాధ్యులు అవుతున్నారన్నారు. తన రాజకీయ భవిష్యత్తు కోసం వీరిని ఉపయోగించుకుంటున్న మమతా బెనర్జీ ముఖ్యమంత్రి పదవికి తక్షణమే రాజీనామా చేయాలని బిజెపి నాయకులు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో స్వచ్ఛభారత్ జిల్లా కన్వీనర్ చిట్టిబారికి లింగరాజు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

వైద్యులపై దాడులు నశించాలి



టెక్కలి: వైద్యులపై దాడులు నశించాలంటూ శనివారం స్థానిక జిల్లా ఆసుపత్రి సిబ్బంది నల్ల బ్యాడ్జీలతో నిరసన తెలిపారు. అత్యాచారానికి నిరసనగా టెక్కలి జిల్లా ఆసుపత్రి వైద్యులు,వివిధ విభాగాల వైద్య సిబ్బంది నిరసన వ్యక్తం చేశారు. ఉదయం నుండి ఆదివారం 6 గంటల వరకు అత్యవసర సేవలు మినహాయించి, వైద్య, నర్సింగ్ సేవలు నిలిపి వేస్తున్నట్లు ప్రకటించారు. అనంతరం,ఆస్పత్రి సిబ్బంది వైద్యులపై దాడులు, నశించాలి, ప్రాణం పోసే వారి ప్రాణం,తీయకండి- తీయకండి అంటూ నినాదాలు చేస్తూ ఆసుపత్రి నుండి ఇందిరా గాంధీ కొడాలి వరకు ర్యాలీని, మానవహారం నిర్వహించారు. ఈ సంఘటనపై సమాజంలో ఉన్న ప్రతి ఒక్కరూ భాగ్యస్వాములై న్యాయం జరిగే వరకూ పోరాడాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ సూపరింటెండెంట్ డాక్టర్ మహారాజ్, సిఎస్ఆర్ఎమ్ఓ డాక్టర్ హెచ్ అరుణకుమారి, డాక్టర్ కేశవరావు, డాక్టర్ లక్ష్మణరావు, డాక్టర్ జ్ఞానప్రసూనాంబ, డాక్టర్ అపర్ణ, డాక్టర్ ధనలక్ష్మి, డాక్టర్ రాజశేఖర్, డాక్టర్ స్రవంతి తదితరి వైద్యులు, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



ఆమదాలవలస: వైద్యురాలపై కలకత్తాలో జరిగిన ఘటనకు నిరసనగా మండలం లోని తొగరాం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధి వైద్యాధికారి డాక్టర్ మెట్ట స్రవంతి ఆధ్వర్యంలో కొర్ల కోట గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. పశ్చిమ బెంగాల్లో వైద్య విద్యార్థిపై జరిగిన ఘటనకు నిర సనగా వైద్యులు సిబ్బంది ర్యాలీ అనంతరం మానవహారంగా ఏర్పడి నిరసన వ్యక్తం చేశారు. వైద్య విద్యార్థులపై అత్యాచారం హత్య ఘటనలకు నిరసిస్తూ నినాదాలు చేశారు. అత్యాచారం చేసిన మానవ మృగాన్ని కఠినం గా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వైద్యులతో పాటు ఏ ఎన్ ఎం లు సచివాల యు సిబ్బంది ఉన్నారు.

డా.'మౌమిత'పై హత్య ఘటనను ఖండించిన జ్యోతి ఫ్రెడరిక్



నరసన్నపేట: కోల్‌కత్తాలో వైద్య విద్యార్థిని, డా.మౌమిత దేబ్నాల్‌పై జరిగిన అత్యాచారం, హత్య ఘటనపై శ్రీకాకుళం ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల రిటైర్డ్ ప్రిన్సిపాల్, ఎం.ఆర్.జ్యోతి ఫ్రెడరిక్ విచారాన్ని వ్యక్తం చేశారు. శనివారం ఆమె విలేకరులతో మాట్లాడుతూ డా.మౌమితపై జరిగిన సంఘటనకు ఇండియన్ మెడికల్ అసోసియేషన్ ధర్నా చేస్తుందని, ఈ ధర్నాకు తన మద్దతును, సంఘీభావాన్ని తెలియచేశారు. దేశంలో మహిళలకు రక్షణను నేటి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కల్పించాలని తెలిపారు. భవిష్యత్తులో ఇలాంటి దురదృష్టకర సంఘటనలు జరగకుండా ప్రభుత్వాలు కఠినచర్యలు తీసుకొని, ఈ సంఘటనకు పాల్పడిన వారిని శిక్షించాలని కోరారు.

ఉరితీసి బాధిత కుటుంబానికి న్యాయం చేయండి



హిరమండలం: పశ్చిమబెంగాల్లో ఇటీవల ట్రైనీ డాక్టర్ పై అత్యాచారం ఆపై హత్య ఘటనలో నిందుతులను తక్షణమే శిక్షించాలని తహసీల్దార్ బి వెంకటరమణ డిమాండ్ చేశారు, శనివారం హిరమండలం, చొర్లంగి పిహెచ్ సి ల ఆధ్వర్యంలో వైద్య సిబ్బంది తో కలసి మండలం కేంద్రం లో ఆర్టీసీ కాంప్లెక్స్ స్టేషన్ అవరణంలో మానవ హారం అనంతరం ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో తహసీల్దార్ బి వెంకట్ రమణ , వైద్యాధికారులు డా. సాయి గీత, డా. ఫరూక్ హుస్సేన్, డా. యశ్వంత్ కుమార్, వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు, ఎఎన్ఎం లు పాల్గొన్నారు.

వైద్యుల రక్షణకై పటిష్ట చట్టం కావాలి



సోంపేట: వైద్యులపై తరచూ జరుగుతున్న దాడులపై ఖండిస్తూ పలువురు వైద్యులు తీవ్ర స్థాయిలో గళమెత్తారు. సోంపేట ఐఎంఎ ఆధ్వర్యంలో నిర్వహించిన నిరసన ర్యాలీ విజయవంతమైంది. స్థానిక సంస్కారభారతి విద్యాసంస్థల విద్యార్థులు, సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొని సంఘీభావం తెలిపారు. స్థానిక వైద్యులు డాక్టర్ ఎ.వి.రామకృష్ణ, డాక్టర్ ఎస్.రాజేంద్రప్రసాద్, డాక్టర్ ఈ.లక్ష్మీనారాయణ, డాక్టర్ నిమ్మన దాసు, డాక్టర్ పి.శివాజీ, డాక్టర్ పైడిశెట్టి రమేష్, డాక్టర్ మంచు ప్రదీప్, డాక్టర్ నవీన్, డాక్టర్ దివాకర్, డాక్టర్ దుర్యోధనతో పాటు పలువురు మహిళా జూనియర్ డాక్టర్లు పాల్గొన్న ఈ నిరసన ర్యాలీలో సోంపేటకు చెందిన టీడీపీ నేతలు, వైసీపీ నేతలు, శ్రీశయన చైతన్యదీపిక ప్రతినిధులు, ఎస్ఎస్ ఫౌండేషన్ అధినేత దుద్ది శ్రీనివాసరావు, వియ్‌ఫర్‌యు స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు పాల్గొన్న భారీ ర్యాలీ ప్రభుత్వ సామాజిక ఆరోగ్య కేంద్రం నుంచి ప్రారంభమై మెయిన్‌రోడ్డు మీదుగా గాంధీ మండపం వరకు కొనసాగింది. గాంధీ మండపం కూడలిలో భారీ మానవహారం ఏర్పాటుచేశారు. డాక్టర్ లక్ష్మీనారాయణ, డాక్టర్ దాసు, రాజేంద్ర ప్రసాద్ కార్యక్రమంలో సోంపేటకు చెందిన డ్రగ్ అసోసియేషన్ వర్తకులు, వివిధ ఆసుపత్రుల సిబ్బంది, ల్యాబ్ టెక్నీషియన్లు, సిబ్బంది, వివిధ సంస్థల ప్రతినిధులు బీన ఆనందరావు, దుద్ది వీర్రాజు, చిత్రాడ శేఖర్, బీన ఈశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

న్యాయం కావాలంటూ కొవ్వొత్తులతో నిరసన



విశాలాంధ్ర-టెక్కలి: మాకు న్యాయం కావాలంటూ శనివారం స్థానిక కే కొత్తూరు, లింగాలవలస పీహెచ్సీ ఆధ్వర్యంలో కొవ్వొత్తులతో నిరసన తెలిపారు. ఈ సందర్భంగామహిళా వైద్యురాలిపై జరిగిన అత్యాచారానికి న్యాయం జరగాలంటూ నిరసన వ్యక్తం చేశారు. ఇందిరా గాంధీ కూడలి నుండి అంబేద్కర్ కూడాలి వరకు కొవ్వొత్తులతో ర్యాలీని, మానవహారం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ మనుషుల ప్రాణాలను కాపాడే వైద్యులపై సభ్య సమాజంలో ఇటువంటి హేయానీ యమైన ఘటనలు పునరావతం కాకుండా ప్రభుత్వాలు వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కే కొత్తూరు, లింగాలవలస పిహెచ్సి వైద్యులు, హెల్త్ అసిస్టెంట్లు, సూపర్వైజర్లు, ఎం ఎల్ హెచ్ పి ఎస్, ఏఎన్ఎంలు, ఆశ వర్కర్లు తదితరులు సిబ్బంది పాల్గొన్నారు.

మానవ మృగాలను బహిరంగంగా ఉరి తీయాలి

కవిటి: ఆసుపత్రిలో విధులు నిర్వహిస్తున్న వైద్యురాలపై అత్యంత కిరాతకంగా రేప్ చేసి చంపిన మానవమృగాలను బహిరంగంగా ఉరితీయాలని కవిటి కమ్యూనిటీ హెల్త్ సెంటర్ వైద్యులు, బెలగాం ప్రభుత్వ ఆసపత్రి వైద్యులు కేంద్ర ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. ఈ మేరకు శనివారం కవిటి బెలగాం గ్రామంలో వైద్యులు పి రాంజీ, సురేష్, పి రాకేష్, డి కవిత తో పాటు వైద్య సిబ్బంది గ్రామాలలో ర్యాలీ నిర్వహించి మానవహారం చేపట్టి తమ నిరసన తెలియజేశారు. కార్యక్రమంలో కవిటి కమ్యూనిటీ హెల్త్ సెంటర్ వైద్య సిబ్బంది, బెలగాం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

నిందితులను కఠినంగా శిక్షించాలి

మెలియపుట్టి: పశ్చిమ బెంగాల్ రాష్ట్రం, కలకత్తాలోని ఆర్‌జీ కర్ వైద్య కళాశాలలో వైద్య విద్యార్థిని హత్యాచారానికి గురవడం పై సంబంధిత బాధ్యులైన నిందితులను కఠినంగా శిక్షించాలని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యులు సిబ్బంది తదితరులు ర్యాలీ, మానవహారంలు నిర్వహించి నిరసన తెలిపారు. స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నుండి తహసిల్దార్ కార్యాలయం వరకు ర్యాలీగా వెళ్లడం, అనంతరం మెలియాపుట్టి మూడు రోడ్ల కూడలి వద్ద మానవహారం నిర్వహించి పలు నినాదాలు చేస్తూ నిందితులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఈ నిరసన లో మెలియాపుట్టి, చాపర, తదితర ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారులు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.



సంతబొమ్మాళి : మండల కేంద్రమైన సంతబొమ్మాళిలో ఆల్ ఇండియా మెడికల్ అసోసియేషన్ పిలుపుమేరకు నౌపడ, దండుగోపాలపురం, సంతబొమ్మాళి, బోరుభద్ర ప్రభుత్వ ఆసుపత్రుల వైద్యులు, సిబ్బంది సంయు క్తంగా నిరసన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా దండుగోపాలపురం, సంతబొమ్మాళి, నౌపడ వైద్యులు డాక్టర్ సుధీర్, సంధ్య, నందిని మాట్లాడుతూ కోల్ కతా ట్రైనీ డాక్టర్ హత్యాచార ఘటనపై నిందితులను శిక్షించి వారికి శిక్ష పడేలా చూడాలని, ప్రభుత్వ వైద్యులకు భద్రత కల్పించాలని కోరారు. వైద్యులకు తగిన భద్రత రక్షణ లేకపోవడం అన్యాయమని అన్నారు. సంతబొమ్మాళి పీహెచ్సీ వద్ద నిరసన తెలిపిన వైద్యులు, వైద్య సిబ్బంది ప్లే కార్డులతో ర్యాలీగా సంతబొమ్మాళి బస్టాండ్ వరకు వెళ్లి వుయ్ వాంట్ జస్టిస్ , దోషులను శిక్షించాలని నినాదాలు చేశారు. కార్యక్రమంలో వైద్య సిబ్బంది రేజేటి సుబ్రహ్మణ్యం, వెంకటరావు, ఎంఎల్‌హెచ్పిలు, స్టాఫ్ నర్స్ లు, ఏఎన్ఎంలు,ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

వాలంటీర్లకు న్యాయం చేసి ఉద్యోగ భద్రత కల్పించాలి

ఏఐవైఎఫ్ డిమాండ్



విశాలాంధ్ర-శ్రీకాకుళం టౌన్: వాలంటీర్స్ కి న్యాయం చేయాలని, అందరికీ ఉద్యోగ భద్రత కల్పించాలని ఏఐవైఎఫ్ రాష్ట్ర సహాయ కార్యదర్శి మొజ్జాడా యుగంధర్, ఏపీ వాలంటీర్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు జగదీష్ లు అన్నారు. వాలంటీర్లకు న్యాయం చేయాలని రాష్ట్ర ప్రభుత్వం నుండి బకాయి పడ్డ రెండు నెలల గౌరవ వేతనాన్ని మంజూరు చేయించాలని, రాజీనామా చేసిన వాలంటీర్లను బలవంతపు రాజీనామాలుగా గుర్తించి తిరిగి విధుల్లోకి తీసుకోవాలని వారు అన్నారు. స్థానిక ఎన్ ఆర్ దాసరి క్రాంతి భవన్లో శనివారం ఏర్పాటు చేసిన సమావేశం లో వారు మాట్లాడుతూ వాలంటీర్ల కు న్యాయం చేయాలని, వాలంటీర్లకి రూ.10 వేలు జీతం ఇస్తామని మరి అలాగే ఉద్యోగ భద్రత కల్పిస్తామని ఇచ్చిన వాగ్దానాన్ని తక్షణమే అమలు చేయాలని, రాష్ట్రంలో ఉన్నటువంటి గడిచిన రెండు మూడు నెలల నుంచి జీతభత్యాలు నిలిచాయని, తక్షణమే విధులు నిర్వహిస్తున్న వాలంటీర్లకి జీతాన్ని తక్షణమే ఇప్పించాలని,ఎలక్షన్ల సమయంలో లక్ష పైచిలుకు వాలంటరీలో రాజీనామాలు చేశారని అట్టి రాజీనామాల్ని బలవంతపు రాజీనామాలుగా పరిగణలోకి తీసుకొని తక్షణమే వారిని విధుల్లోకి హాజరు కావాల్సిందిగా ఆదేశాలు ఇవ్వాలన్నారు. సమస్యల్ని రాష్ట్ర ప్రభుత్వ దృష్టికి తీసుకు వెళతాం అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి కొన్న శ్రీనివాసరావు, స్థానిక వాలంటీర్స్ రాంబాబు, కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

మీ కోసం వినతులపై ప్రత్యేక శ్రద్ధ వహించాలి

కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్

విశాలాంధ్ర-శ్రీకాకుళం: మీ కోసం ప్రజా సమస్యల పరిష్కార వేదిక కు వచ్చే ఫిర్యాదులను అత్యంత అంకితభావంతో పరిష్కరించాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ వెల్లడించారు. శనివారం కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో జిల్లా జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్‌తో కలసి ఆయన జిల్లా అధికారులతో వర్క్ షాప్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా వచ్చే వినతులను జిల్లా అధికారులు స్వయంగా పరిశీలించి సరైన పరిష్కారాన్ని అందించాలని ఆదేశించారు.ఫిర్యాదు పరిష్కారంలో నాణ్యత పెరగాలి , మీకోసం వినతుల పరిష్కారం ప్రభుత్వం చాలా ప్రతిష్టాత్మకంగా చేపట్టిందని ఈ విషయంలో అధికారులు నిర్లక్ష్యం వహించరాదని ఆదేశించారు. ఈ విధంగా కొన్ని శాఖలకు సంబంధించిన ఫిర్యాదులను పరిశీలించి వాటిని ఇంకా మెరుగ్గా ఏ విధంగా పరిష్కరించవచ్చో తెలియజేశారు. అదేవిధంగా 2047 నాటికి వికసిత్ ఆంధ్రప్రదేశ్ లక్ష్యంగా వివిధ శాఖలు ఏర్పరచుకున్న వందరోజుల మరియు సంవత్సర ప్రణాళికలు యొక్క ప్రగతి సూచికలను సమావేశంలో శాఖల వారీగా సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా నీటి యాజమాన్య సంస్థ ప్రాజెక్టు డైరెక్టర్, జిల్లా పంచాయతీ అధికారి ,పంచాయతీరాజ్ శాఖ ఎస్ ఈ, ప్రాజెక్ట్ డైరెక్టర్ హౌసింగ్, జలవనరులు శాఖ ఎస్ ఈ, జిల్లా సప్లై అధికారి ,జిల్లా రెవిన్యూ అధికారి ఆయా శాఖల ప్రగతి నివేదికలను వందరోజులు సంవత్సరానికి ఏ విధంగా నిర్ణయించారో అధికారులు వివరించారు. సమావేశంలో సిపిఓ లక్ష్మీ ప్రసన్న, జిల్లా అధికారులు, మండల స్థాయి అధికారులు వీడియో కాన్ఫరెన్స్ ద్వార పాల్గొన్నారు.

వైద్య విద్యార్థినిపై అత్యాచారం అత్యంత పాశవికం

- మహిళల భద్రతకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక చట్టాలు తీసుకురావాలి
- జెమ్స్‌లో జూ.దాల ధర్నాకు ప్రిన్సిపల్ డాక్టర్ లక్ష్మీలలిత సంఘీభావం

విశాలాంధ్ర-శ్రీకాకుళం రూరల్: వైద్య విద్యార్థినిపై అత్యాచారం అత్యంత పాశవికమైన చర్య అని జెమ్స్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ లక్ష్మీలలిత అన్నారు. రాగోలులోని జెమ్స్ ఆసుపత్రి ఆవరణలో కలకత్తాలో వైద్య విద్యార్థిపై అత్యాచారం, హత్య ఘటనలను నిరసిస్తూ జూనియర్ డాక్టర్లు చేపట్టిన ధర్నాకు ఆసుపత్రి యాజమాన్యం సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా ఆమె ధర్నాను ఉద్దేశించి మాట్లాడుతూ నిరంతరం రోగులకు సేవలందిస్తూ ప్రజల బాధలను తొలగించే వైద్యులపై దాడులు వాశవికమైన చర్య అని అభివర్ణించారు. భవిష్యత్తుపై ఎన్నో ఆశలతో వైద్య విద్యను అభ్యసిస్తున్న ఆ విద్యార్థినిపై కొందరు సైకోలు మానవ మృగాల్లా విరుచుకుపడి అత్యాచారం చేయడం అత్యంత దురదృష్టకరమని చెప్పారు. మహిళలకు పని ప్రదేశాల్లో, కళాశాలలో రక్షణ కరువవుతోందని . ఇటువంటి మానవ మృగాలను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. తమ ఆసుపత్రిలో మహిళల కోసం ప్రత్యేక గదులు నిర్మించానని, సీసీ కెమెరాలు ఏర్పాటు చేసినట్లు చెప్పారు. మహిళల భద్రత విషయంలో పూర్తి స్థాయిలో శ్రద్ధ వహిస్తున్నట్లు పేర్కొన్నారు. కలకత్తాలో వైద్య విద్యార్థినిపై జరిగిన ఘటనపై యావత్ ప్రపంచం సానుభూతి వ్యక్తం చేస్తున్నట్లు చెప్పారు. ఇటువంటి ఘటనల వల్ల మహిళల్లో భయాందోళనలు ఎక్కువ అవుతాయని పేర్కొన్నారు. ఈ ఘటన యావద్భారతావనిని ఆగ్రహావేశాలకు గురిచేసిన అత్యంత జుగుప్సాకరమైనదని నిందితులను వెంటనే ఉరి తీయాలని అన్నారు. ముఖ్యంగా కళాశాలల్లో, పని ప్రదేశాల్లో మహిళలకు పూర్తిస్థాయి భద్రత కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వాలపై ఉందని డిమాండ్ చేశారు. ఈ ధర్నాలో అకడమిక్ డైరక్టర్ సుధీర్, సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

ఒడియా మాధ్యమంలో ఎన్ఎంఎంఎస్ పరీక్ష నిర్వహించాలి

రాష్ట్ర ప్రభుత్వ పరీక్షల డైరెక్టర్ దేవానంద రెడ్డి కి ఆపోటా వినతి

విశాలాంధ్ర-కవిటి: ఒరియా మాధ్యమంలో ఎన్.ఎమ్.ఎమ్.ఎస్ పరీక్ష నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వ పరీక్షల డైరెక్టర్ దేవానంద రెడ్డి కి ఆపోటా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బృందావన్ దోళాయి, ఉత్తరాంధ్ర ఒడియా డి.ఐ. దుర్గ ప్రసాద్ చౌధురీ శ్రీకాకుళంలో కలసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆపోటా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఎన్.ఎమ్.ఎమ్.ఎస్ పరీక్ష తెలుగు, ఆంగ్లం,ఉర్దూ మాధ్యమంలో మాత్రమే నిర్వహించి ఒడియా మాధ్యమంలో నిర్వహించక పోవడం వలన ఒడియా మాధ్యమంలో చదువుతున్న నిరుపేద బడుగు బలహీన వర్గాలకు చెందిన ప్రతిభ గల ఒడియా విద్యార్థులు చక్కటి అవకాశం కోల్పోతున్నారని అన్నారు. ఈ విషయంలో ఒడియా పిల్లల తల్లిదండ్రులు కూడా ఒడియా మాధ్యమంలో ఎన్ ఎమ్ ఎమ్ ఎన్ పరీక్షలు నిర్వహించాలని కోరుతున్నారని అలాగే ఈ విషయంలో ఇచ్ఛాపురం శాసన సభ్యులు బెందాళం అశోక్ కూడా ఒడియా మాధ్యమంలో ఎన్ ఎమ్ ఎమ్ ఎస్ పరీక్ష నిర్వహించాలని డైరెక్టర్ కు వ్రాసిన లేఖ అందజేసామన్నారు. ప్రతిభగల పిల్లల భవిష్యత్తు దృష్ట్యా పరీక్షలు ఒడియా మాధ్యమంలో నిర్వహించాలని కోరారు. ఈ సందర్భంగా డైరెక్టర్ దేవానంద రెడ్డి మాట్లాడుతూ అవసరమైన చర్యలు తీసుకుంటామని తెలిపినట్లు అపోటా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బృందావన దోలాయి తెలిపారు.

వినతి అందజేస్తున్న దృశ్యం

తప్పు చేసిన వారికి వెంటనే శిక్ష పడాలి

పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష

విశాలాంధ్ర-పలాస: దేశంలో అమలవుతున్న చట్టాల్లో మార్పులు తీసుకురావాలని, తప్పు చేసిన వారికి వెంటనే శిక్ష పడే విధంగా చట్టాలను తయారు చేయాలని పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష అన్నారు.కలకత్తా ట్రైనీ డాక్టర్ మౌమిత దేబనాథ్ పై అత్యాచారం మరియు హత్య ఘటనకు నిరసనగా శనివారం పలాస కాశీబుగ్గలో ఇండియన్ మెడికల్ అసోసియేషన్, పలు ప్రజా సంఘాల ఆధ్వర్యంలో పలాస ఆర్టీసీ కాంప్లెక్స్ నుండి కాశీబుగ్గ డా.అంబేద్కర్ విగ్రహం వరకు నిర్వహించిన భారీ ర్యాలీ మరియు మానవహారంలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గౌతు శిరీష మాట్లాడుతూ ఈ కార్యక్రమానికి ఒక స్త్రీగా వచ్చాను.. ఇలాంటి సంఘటనలు జరగకుండా ఉండాలంటే తల్లిదండ్రులు, సమాజంలో ఉండే ప్రతి ఒక్కరు బాధ్యతగా తమ మగ పిల్లలను ఒక క్రమశిక్షణలో బాధ్యత యుతంగా పెంచితే ఇలాంటి సంఘటనలు పునరావృతం కావని అన్నారు. వీటిపై కఠినమైన చట్టాలు తీసుకొచ్చి తక్షణమే బాధ్యులపై చర్యలు తీసుకోవాలని కోరారు.మత్తు,మాదకద్రవ్యాల నుండి ప్రజలందరూ దూరంగా ఉండాలని కోరారు.డాక్టర్ రాజ్ కుమార్ మాట్లాడుతూ జరిగే సంఘటనకు రూట్ కాజ్ కనుక్కొని మరలా జరగకుండా చేయాలని కోరారు.ఒక మంచి హోదాలో ఉండే వ్యక్తులకు జరిగితే మరి సామాన్య మానవుల పరిస్థితి ఏమిటి అని ప్రశ్నించారు. ఇటువంటి సంఘటనలు చూసి ఆడపిల్లలను ఉద్యోగాలకు పంపించేందుకు తల్లిదండ్రులు భయపడతారన్నారు. పౌర సమాజం తలదించుకునే విధంగా అత్యాచారాలు జరిపి హత్యలు చేయడం బాధాకరమైన విషయం అన్నారు. నేరస్తులకు కఠినమైన చట్టాలు తేవడంతో పాటు వెంటనే శిక్షలు అమలయ్యే విధంగా ప్రభుత్వాలు చర్యలు చేపడితే ఇటువంటి సంఘటనలు పునరావృతం కావని అన్నారు. డాక్టర్ అశ్విని మాట్లాడుతూ మహిళలకు రక్షణ కరువు అయ్యే విధంగా ఉందని ఈ సంఘటన తెలియజేస్తుందని తెలియజేశారు. డాక్టర్ కూన మోహన్ బాబు మాట్లాడుతూ పౌర సమాజం మొత్తం తలదించుకునే విధంగా మహిళలపై దాడులు జరగడం అత్యాచారం చేసి చంపేయడం చాలా బాధాకరమైన సంఘటన అని అన్నారు. ఈ కార్యక్రమంలో పలాస ఏపీఎస్టీవోస్ ప్రెసిడెంట్ బోనేల.గోపాల్, వజ్జ బాబురావు, పి.విఠల్,నాగరాజు,డాక్టర్లు టీ.బాలకృష్ణ ,ఎన్ హేమచందర్, పి.జగదీష్, కె.పవన్‌కుమార్, సత్యశుభాష్ ,లక్ష్మీనారాయణ, మేఘన, కాళింది సిపిఎం నాయకులు గణపతి, సిపిఐ నాయకులు చాపర వేణుగోపాల్, ఏపీయూడబ్ల్యూజే జిల్లా అధ్యక్షులు సిహెచ్ జగదీష్, మద్దిల వినోద్‌లాయర్ అనిల్ కుమార్, భూపాల్ ,డి.కామేశ్వరరావు, గోరు వాసుదేవరావు, ఫల్గుణ రావు, దిలీప్, చిన్నా ఆచారి ,, వివిధ విద్యార్థి సంఘాలు, డాక్టర్ దంతం భీమారావు, మెడికల్ సిబ్బంది, ప్రజా సంఘాలు రాజకీయ నాయకులు, ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులు, పాల్గొన్నారు.

ఘనంగా ఏపీయూడబ్ల్యూజే ఆవిర్భావ దినోత్సవం



విశాలాంధ్ర-పలాస: ఏపీయూ డబ్ల్యూజే 67వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా శనివారం పలాస కాశీబుగ్గ ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో న్యూస్ ఫోకస్ కార్యాలయం వద్ద పతాకావిష్కరణ చేశారు. ఈ సందర్భంగా ఏపీయూడబ్ల్యూజే జిల్లా అధ్యక్షులు సిహెచ్ జగదీష్ మాట్లాడుతూ జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించడంలో ఏపీయూడబ్ల్యూజే ముందు ఉంటుందని, ఎన్ని స్టాంపు యూనియన్ వచ్చిన ఏపీయుడబ్ల్యూజే యూనియన్ ఇప్పటికీ బలంగానే ఉందన్నారు. జర్నలిస్టు రక్షణ కోసం ప్రత్యేక చట్టం తీసుకురావాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ప్రతిపాదిత ఐజెయు జాతీయ కౌన్సిల్ సభ్యులు డి. మహారణ, ఎలక్ట్రానిక్ మీడియా యూనియన్ అధ్యక్షులు నేతాజీ, కింజరాపు కృష్ణ, గుంట సుభాష్ చంద్రబోస్, రాము, శివ జ్యోతి, నాగరాజు, సంతోష్, నంబాళ్ల రమేష్, ఎస్.రమేష్, మేఘన, వాసు, త్యాడి తదితరులు పాల్గొన్నారు.

సముద్రతీర గ్రామాల్లో భూగర్భ విద్యుత్ లైన్ లు

మృతులు కుటుంబాలకు మంత్రి అచ్చెన్న పరామర్శ

విశాలాంధ్ర సంతబొమ్మాళి: తుఫాన్ల నుంచి రక్షణ కోసం తీరప్రాంత గ్రామాలైన ఉమిలాడ నుంచి పాతమేఘవరం వరకు భూగర్భ విద్యుత్ లైన్ల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్న వ్యవసాయ, మత్స్యశాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు అన్నారు. శనివారం సాయంత్రం బోరుభద్రలో రచ్చబండ వద్ద గ్రామస్తులతో మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రతి ఏటా సంభవించే తుఫాన్ల వల్ల సంభవించే ఈదురుగాలులతో తీరప్రాంత గ్రామాలకు విద్యుత్ సమస్యలు వేధిస్తున్నాయని, ఈ సమస్యలు లేకుండా త్వరలోనే భూగర్భ విద్యుత్ లైన్లు వేస్తామన్నారు. అలాగే బోరుభద్ర-రావివలస రూట్లో ట్రాఫిక్ ట్రాఫిక్ తీవ్రంగా ఉందిని త్వరలోనే ఈ విస్తరణ చేపడుతుందని, బోరుభద్ర ప్రాంత రైతులకు సాగునీటి సమస్యలు గరీబుల గెడ్డపై లిఫ్ట్ చర్యలు తీసుకుంటున్నామన్నారు. కోటబొమ్మాళి రైల్వేస్టేషన్‌కు కాకరాపల్లి కాలువ మీదుగా గోవిందపురం వరకు రహదారి ఏర్పాటు చేయాలని కోరగా, ఉపాదిహామి నిధులతో పక్కా రోడ్డు ఏర్పాటుకు మంత్రి హామి యిచ్చారు.. రానున్న ఐదేళ్ళలో సమస్యలు లేని గ్రామంగా బోరుభద్రను తీర్చిదిద్దుతానన్నారు. అలాగే గొర్రెలకు డివార్మింగ్ చేయాలనీ ఎడి ఆదేశించారు. అనంతరం రన్నుహనుమంతుపురం గ్రామంలో సీనియర్ తెలుగుదేశం పార్టీ నాయకులు ఎన్ని గౌరి నాయుడు మాతృమూర్తి మృతి చెందటంతో ఆ కుటుంబాన్ని మంత్రి అచ్చెన్నాయుడు పరామర్శించారు. ఈకార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు రెడ్డి అప్పన్న, సవ్వాన ప్రసాదరావు, మెండ త్రినాధ్ రావు, గ్రామ పెద్దలు అప్పిని వెంకటేష్, వలభ వసంతరావు, ముద్దపు రమణమూర్తి, ఆరంగి రామారావు, సింహాద్రి సాయిరాజు, సీనియర్ తెలుగుదేశం పార్టీ నాయకులు, ఎన్ని డిల్లేశ్వరరావు, ఎన్ని నాగేశ్వరరావు, టాంకాల రామారావ్, ఎన్ని శ్రీకాంత్, బుచ్చ మురళీ, కొండాల చిట్టయ్య, చింతాడ భీమారావ్, పుక్కళ్ల ధర్మరాజు, దుపాన కృష్ణారావు, రట్టి పెరుమాల, పంగ ఆశీరినాయుడు, మాజీ ఉప సర్పంచ్ దేపిల్లి కామయ్య, కుచెట్టి భాను ప్రకాష్, బెండి అరుణ్ కుమార్, తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

జర్నలిస్టుల హక్కులకై ఏపీయూడబ్ల్యూజే నిరంతర పోరాటం

ఐజేయూ జాతీయ కార్యవర్గ సభ్యులు నల్లి ధర్మారావు

విశాలాంధ్ర-శ్రీకాకుళం టౌన్: జర్నలిస్టుల రక్షణ, హక్కుల కోసం ఏపీయూడబ్ల్యూజే నిరంతర పోరాటం చేస్తుందని ఐజేయూ జాతీయ కార్యవర్గ సభ్యులు నల్లి ధర్మారావు అన్నారు. స్థానిక గరిమెళ్ళ ప్రెస్ క్లబ్ ఆవరణలో ఏపీయూడబ్ల్యూజే 67వ ఆవిర్భావ దినోత్సవం ను శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజ శ్రేయస్సు, దేశ పౌరులు అభివృద్ధి కోసం నిరంతరం పోరాడే జర్నలిస్టు లు ఆర్థికంగా ఎన్నో ఇబ్బందులు పడుతున్నా ఒక ఆశయం తో విలేకరులు గా పనిచేస్తారని అలాంటి వారికి సరైన రక్షణ కరువయ్యిందన్నారు. ప్రజల కోసం ప్రజా సమస్యలు ఎత్తి చూపి కథనాలు రాసి సమస్యల పరిష్కారం కోసం పాటుపడే జర్నలిస్టు ల రక్షణ, హక్కుల కోసం ఏపీయూడబ్ల్యూజే పోరాడుతుందని, యూనియన్ క్రమశిక్షణకు మారుపేరు అని ఈ యూనియన్ లో ఎన్నో విధాలుగా సేవలు అందించడం నా అదృష్టంగా భావిస్తున్నానన్నారు. ఏపీయూడబ్ల్యూజే అంటే నే జర్నలిస్టు ల రక్షణకు గొడుగు వంటిది అన్నారు. ఈ కార్యక్రమం లో యూనియన్ జిల్లా కార్యదర్శి చింతాడ అప్పలనాయుడు, సామ్నా రాష్ట్ర నాయకులు ఎమ్ వి మల్లేశ్వర రావు, యూనియన్ నాయకులు జి. నాగభూషణరావు, ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా గౌరవ అధ్యక్షులు నాయుడు, చౌదరి సత్యనారాయణ, చైతన్య, చిన్నారావు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు నగదు ప్రోత్సాహకాలు

విశాలాంధ్ర-ఎచ్చెర్ల: మండలం కొత్తపేట జడ్పీ ఉన్నత పాఠశాలలో 2023-24 విద్యా సంవత్సరంలో పదో తరగతిలో 500 కంటే ఎక్కువ మార్కులు సాధించిన విద్యార్థులకు బొడ్డేపల్లి లక్ష్మీనారాయణ ఎడ్యుకేషన్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నగదు ప్రోత్సాహకాన్ని శనివారం అందజేశారు. బొడ్డేపల్లి సౌజన్య, గంజ్జాన హేమంత్ కుమార్, లొట్ల సంధ్యలకు రూ.1.116 వంతున నగదు, జ్ఞాపికను అందజేశారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ నిర్వాహకులు, విశ్రాంత పంచాయతీ కార్యదర్శి బొడ్డేపల్లి అప్పారావు, మాజీ ఎంపీటీసీ బొడ్డేపల్లి హేమలత, మాజీ సర్పంచ్ బొడ్డేపల్లి సుధాకర్, ఉపాధ్యాయులు బొడ్డేపల్లి క్రాంతికుమార్ తదితరులు పాల్గొన్నారు.

అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేయాలి

- రూరల్ మండలాన్ని నెంబర్ 1గా తీర్చిదిద్దుదాం
- మండల సర్వసభ్య సమావేశంలో ఎమ్మెల్యే గొండు శంకర్

విశాలాంధ్ర-శ్రీకాకుళం రూరల్ : అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పని చేయాలని, రూరల్ మండలాన్ని రాష్ట్రంలోనే నెం 1 మండలంగా తీర్చిదిద్దుకునేలా ప్రతీ ఒక్కరూ కృషి చేయాలని శ్రీకాకుళం ఎమ్మెల్యే గొండు శంకర్ పిలుపునిచ్చారు. నగరంలోని ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీపీ అంబటి నిర్మల అధ్యక్షతన శనివారం మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈసమావేశంలో ప్రభుత్వ పథకాలపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శంకర్ మాట్లాడుతూ ఇప్పటికే ప్రారంభించిన పనులను అసంపూర్తిగా నిలిపివేయవద్దని వాటిని పూర్తి చేయాలని బిల్లులు చెల్లించే బాధ్యత తనదని కాంట్రాక్టర్లకు సూచించారు. నైరా, కల్లేపల్లి గ్రామాల్లో ఎస్సీ సామాజిక భవన నిర్మాణాలను కూడా పూర్తి చేయాలని చెప్పారు. ఫేజ్ 1, 2లో తవ్విన రోడ్లను నిర్మాణం పూర్తి చేయాలని సూచించారు. అలాగే మధ్యలో నిలిపివేసిన పనులకు సంబంధించి జిల్లాపరిషత్ నుంచి నిధులు రావాల్సి ఉంటే ఆ నిధులను తెప్పించాలని జడ్పీటీసీ రుప్ప దివ్యకు సూచించారు. గత ప్రభుత్వం అభివృద్ధిని పూర్తిగా విస్మరించిందని గ్రామాల్లో కనీస మౌలిక సదుపాయాల కల్పన కూడా చేయకుండా ప్రజలను గాలికొదిలేసిందన్నారు. గ్రామాల్లో పూర్తిస్థాయిలో మౌలిక వసతులు కల్పించే దిశగా తాను సహాయ సహకారాలు అందిస్తానని చెప్పారు. మన గ్రామాలకు సమన్వయంతో అభివృద్ధి చేసుకుందాం. ప్రభుత్వ పనులకు కాంట్రాక్టర్లు ముందుకు రావాలని చెప్పారు. రాగోలు పంచాయతీని కార్పొరేషన్ పరిధిలోకి తీసుకొచ్చి అభివృద్ధి చేయాలన్న ఆలోచన తనకు ఉందని ఆ గ్రామంలో సర్వే నిర్వహించి ప్రజల అభిప్రాయాన్ని తెలుసుకోవాలని చెప్పారు. ఈ సమావేశంలో ఈవోపీఆర్డీ ప్రకాశరావు, ఇన్‌చార్జ్ ఎంపీడీఓ సత్యన్నారాయణ, ఎమ్మార్వో ఎస్ గణపతిరావు, జడ్పిటీసీ, కో ఆప్షన్ సభ్యులు, మండలంలోని ఎంపీటీసీ సభ్యులు, సర్పంచులు, అధికారులు హాజరయ్యారు.

షెడ్యూల్ కులాలను విభజించే అధికారం సుప్రీంకోర్టుకు లేదు

- ఎస్సీల్లో ఐక్యతను దెబ్బ తీయాలని కేంద్రం కుట్ర
- వర్గీకరణ వల్ల దళితులకు ఒరిగేదేమీ లేదు
- దళిత ఐక్య వేదిక రాష్ట్ర గౌరవాధ్యక్షులు బెంజిమెన్
- సుప్రీంకోర్టు తీర్పును నిరసిస్తూ దళిత సంఘాల ఆధ్వర్యంలో భారీ ర్యాలీ

విశాలాంధ్ర-శ్రీకాకుళం టౌన్: షెడ్యూల్ కులాలను, తెగలను విభజించే అధికారం సుప్రీంకోర్టుకుగానీ, కేంద్రానికి గానీ, రాష్ట్రానికి లేదని దళిత ఐక్య వేదిక రాష్ట్ర గౌరవాధ్యక్షులు బెంజిమెన్ అన్నారు. సుప్రీంకోర్టు తీర్పును నిరసిస్తూ దళిత సంఘాల ఆధ్వర్యంలో శనివారం ఆదివారంపేట నుంచి ఏడురోడ్ల కూడలి మీదుగా సూర్యమహల్ నుంచి రైతుబజారు జంక్షన్ లోని అంబేద్కర్ భవనం వరకు కొనసాగింది. ముందుగా ఆదివారంపేట జంక్షన్‌లోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ర్యాలీని ప్రారంభించారు. అనంతరం అంబేద్కర్ భవనంలో నిర్వహించిన సమావేశంలో బలహీన వర్గాల అభ్యున్నతికి ప్రయోజనాలు చేకూరేలా వర్గాలుగా విభజించొచ్చు అని ఈ విభజన వల్ల దళితులకు తీవ్ర నష్టం వాటిల్లుతుందన్నారు. ఎస్సీ, ఎస్టీల వర్గీకరణ, ఎస్సీ ఎస్టీల క్రీమీలేయర్ విధానాలపై చర్చించారు. రాజ్యాంగంలో 341 ఆర్టికల్ ప్రకారం పార్లమెంట్‌గానీ, రాష్ట్రపతి ఆమోదం లేకుండా ఎస్సీ వర్గీకరణ ఎలా చేస్తారని ప్రశ్నించారు. వర్గీకరణతో దళితులకు తీవ్ర అన్యాయం జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. దళితులకు అన్యాయం చేస్తే ఆయా రాజకీయ పార్టీలకు తగిన బుద్ధి చెబుతామని హెచ్చరించారు. రాష్ట్రంలో, దేశంలో అన్ని అగ్రకులాల రాజకీయ పార్టీలు కుట్ర పన్ని దళితుల ఐక్యతను దెబ్బతీస్తున్నాయని చెప్పారు. చైతన్యవంతులైన అంబేద్కర్ వారసులుగా ఐక్యంగా ఉంటూ అణగారిన వర్గాల కోసం పని చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. రాష్ట్ర మాల ఉద్యోగుల సంఘం కన్వీనర్ ఎన్ భరత్‌భూషణ్‌రాజు, ఎస్సీ, ఎస్టీ టీచర్ల సంఘం రాష్ట్ర అధ్యక్షులు పోతల దుర్గారావు, రాష్ట్ర నాయకులు డాక్టర్ అంబేద్కర్, డాక్టర్ గంజి ఎజ్రా, బి.మురళీకృష్ణ, బోనెల అప్పారావు, అంపోలు ప్రతాప్, సంజీవరావు, జాన్, తవిటయ్య, కె రాజు, బలగ మోహన్, నందేష్, పిన్నింటి అప్పన్న, కె.ఎన్ మూర్తి, బమ్మిడి వేణుగోపాల్, తిర్లంగి రామకృష్ణతో పాటు జిల్లాకు చెందిన మాలమహానాడు, వివిధ మండలాలకు దళిత సంఘాల నాయకులు పాల్గొన్నారు.

ప్రైవేట్ టీచర్స్, లెక్చరర్స్‌కు బెస్ట్ టీచర్స్ అవార్డు ఇవ్వాలి

స్టేట్ వైస్ ప్రెసిడెంట్ గంగు మన్మధరావు

విశాలాంధ్ర-శ్రీకాకుళం టౌన్: ప్రైవేట్ స్కూల్స్, కాలేజెస్ లో పనిచేస్తున్న ప్రైవేట్ టీచర్స్, లెక్చరర్స్ కు కూడా టీచర్స్ డే సందర్భంగా బెస్ట్ టీచర్స్ అవార్డులు ఇవ్వాలని ప్రైవేట్ టీచర్స్, లెక్చరర్స్ యూనియన్ స్టేట్ వైస్ ప్రెసిడెంట్ గంగు మన్మధరావు కోరారు. ఈ మేరకు శ్రీకాకుళం నుండి శనివారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఆంధ్రప్రదేశ్ విద్యా వ్యవస్థ లో అక్షరాస్యతలో వంద శాతం ఉత్తీర్ణత సాధించడానికి ప్రైవేట్ టీచర్స్, లెక్చరర్స్ పాత్ర కీలకమన్నారు. గవర్నమెంట్ స్టూడెంట్స్ కన్నా.. గవర్నమెంట్ టీచర్స్, లెక్చరర్స్ కన్నా.. ప్రైవేట్ స్టూడెంట్స్.. ప్రైవేట్ టీచర్స్, లెక్చరర్స్ అధికమన్నారు. కావున తమకు బెస్ట్ టీచర్స్ అవార్డులు ఇవ్వాలన్నారు. గవర్నమెంట్ టీచర్స్, లెక్చరర్స్ తో పాటు.. ప్రవేట్ టీచర్స్, లెక్చరర్స్ సమిష్టి కృషి ఉండటంతోనే విద్యావ్యవస్థలో సమూల మార్పులు వస్తున్నవిషయాన్ని గుర్తు చేశారు. ముఖ్యమంత్రి, ఉపముఖ్యమంత్రి, విద్యాశాఖా మంత్రి, విద్యా శాఖ కమీషనర్, అన్నీ స్థాయిల విద్యా శాఖ అధిధికారులు జోక్యం చేసుకుని.. ప్రైవేట్ టీచర్స్, లెక్చరర్స్ కృషిని గుర్తించి టీచర్స్ డే సందర్భంగా.. బెస్ట్ టీచర్స్ అవార్డులు ఇవ్వాలని జిల్లా అధ్యక్షులు నాగశివ, జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీనివాసరావు కూడా ఆ ప్రకటనలో కోరారు.

పాతర్లపల్లి స్కూల్ కమిటీ ఎన్నికల్లో వైసీపీ మద్దతుదారులు విజయం

విశాలాంధ్ర-రణస్థలం: మండలం పాతర్లపల్లి గ్రామంలో ఈ రోజు పాతర్లపల్లి జిల్లా పరిషత్ హై స్కూల్ స్కూల్ కమిటీ ఎన్నికల్లో భాగంగా చైర్మన్ చుక్క శ్రీరాములు, వైస్ చైర్మన్ మాగుపల్లి యర్రయ్య తో పాటు 24 మందికి 24మంది సభ్యులను వైస్సార్ కాంగ్రెస్ పార్టీ మద్దతు దారులు మెజారిటీతో కైవసం చేసుకున్నారు. పాతర్లపల్లి జిల్లా పరిషత్ హై స్కూల్ స్కూల్ కమిటీ ఎన్నికల్లో గెలుపొందిన చైర్మన్, వైస్ చైర్మన్, సభ్యులకు ఎచ్చెర్ల మాజీ ఎమ్మెల్యే గొర్లె కిరణ్ కుమార్, జిల్లా ప్రధాన కార్యదర్శి, రణస్థలం మండలం ఎంపీపీ ప్రతినిధి పిన్నింటి సాయికుమార్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాతర్లపల్లి పంచాయతీ సర్పంచ్ గొర్లె రాధాకృష్ణ, ఉప సర్పంచ్ జగ్గురోతు అప్పలనాయుడు, ఎన్టీఆర్ పురం పంచాయతీ సర్పంచ్ ప్రతినిధి, మైలపల్లి పిల్లతాత, ఎంపీటీసీ ఉప్పాడ అప్పన్నవైస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు మహంతి అయ్య, పిన్నింటి శ్రీచరణ్, లోలుగు కృష్ణ,ముతా మేస్త్రి,గొర్లె మంగయ్యగారి రమణ, మైలపల్లి గురువులు, మాగుపల్లి పొట్టివాడు, వైస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు ఉన్నారు.

నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తా

- ఇచ్ఛాపురం నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ బెందాళం అశోక్

విశాలాంధ్ర-కవిటీ: ఇచ్ఛాపురం నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తానని ఇచ్ఛాపురం నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ బెందాళం అశోక్ అన్నారు. ఈ మేరకు మండలంలోని వింధ్యగిరి గ్రామంలో ఇచ్ఛాపురం నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ బెందాళం అశోక్కు కూటమి నాయకులు, గ్రామస్తులుకు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎన్డీఏ కూటమి నాయకులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

వైద్య విద్యార్థిని పాశవిక హత్యపై నిరసన

విశాలాంధ్ర-ఎచ్చెర్ల: కోల్కతాలోని మెడికల్ విద్యార్థిని పాశవిక హత్యకు నిరసనగా ఎచ్చెర్ల, పొన్నాడ పీహెచ్సీల సిబ్బంది ఆధ్వర్యంలో ఎచ్చెర్లలో శనివారం ర్యాలీ నిర్వహించారు. వైద్యశాఖలో పనిచేస్తున్న సిబ్బందికి రక్షణ కల్పించేలా సెంట్రల్ ప్రొటెక్షన్‌పై చట్టం తీసుకు రావాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్లు శేషగిరి, ప్రియదర్శిని, ఉష్శ్రీ, సీహెచ్వో బి.రమేష్‌బాబు, హెల్త్ అసిస్టెంట్ ఇప్పిలి చిట్టిబాబు తదితరులు పాల్గొన్నారు.

పోరాటాలతోనే 'ఏపియుడబ్ల్యూజే' మనుగడ సాధ్యం

నరసన్నపేట ప్రెస్ క్లబ్ అధ్యక్షులు, చంద్రమోహన్ దేవ్

విశాలాంధ్ర-నరసన్నపేట : రాష్ట్రంలోని జర్నలిస్టుల పోరాటాలతోనే ఏపియుడబ్ల్యూజే మనుగడ సాధ్యమని, నరసన్నపేట ప్రెస్ క్లబ్ అధ్యక్షులు, టి.వి.చంద్రమోహన్ దేవ్ అన్నారు. శనివారం ఏపియుడబ్ల్యూజే 67వ ఆవిర్భావ దినోత్సవం సంధర్భంగా నరసన్నపేట ప్రెస్ క్లబ్‌కు చెందిన జర్నలిస్టులు మండలంలోని గొట్టిపల్లి పంచాయితీ పరిధిలో వున్న వృద్ధాశ్రమంలో వున్న 35మంది వృద్ధులకు పళ్ళు పంపిణీ చేశారు. అనంతరం అధ్యక్షులు, దేవ్ మాట్లాడుతూ రాష్ట్రంలో వున్న అర్హత కల్గిన జర్నలిస్టులకు నూతన కూటమి ప్రభుత్వం ఇళ్ళ స్థలాలు, ఇంటి నిర్మాణానికి నిధులను, 50సంవత్సరాలు దాటిన జర్నలిస్టులకు పెన్షన్ పథకాన్ని అందచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ ప్రతినిధులు, బి.నారాయణరావు(వార్త), బి.గోపాలకృష్ణ(సూర్య), కమల మురళీ(ఉత్తరాంధ్ర), తండాశి కిరణ్(హెచ్.ఎం.టి.వి), బి.గణేష్(ఏ.బి.ఎన్), వైశ్యరాజు కేశవరాజు (స్టూడియో-ఎన్), కాశి(99-టి.వి), రాజేష్(ప్రైమ్-9), వెంకటరమణ(సి.వి.ఆర్), తాతాజీ(మహా న్యూస్) తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఏయూలో ఆడిట్ సెల్ ఏర్పాటు

విశాలాంధ్ర-ఎచ్చెర్ల: డాక్టర్ బీఆర్ అంబేద్కర్ యూనివర్సిటీలో ఆడిట్ సెల్ను నూతనంగా ఏర్పాటుచేశారు. వర్సిటీలో కామర్స్ అండ్ వే సీనేజ్మెంటు విభాగం (డీసీఎంఎస్)కు చెందిన డాక్టర్ ఎస్. తారకేశ్వరరావును ఈ సెల్కు డైరెక్టర్‌గా నియమిస్తూ వర్సిటీ వీసీ ప్రొఫెసర్ కేఆర్ రజని ఉత్తర్వులు జారీ చేశారు. వర్సిటీలో అకౌంటింగ్, బ్యాంకింగ్ వ్యవహారాల్లో అంతర్గత ఆడిట్ సక్రమంగా జరిగేలా చూడాలని ఈ సందర్భంగా వీసీ సూచించారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ ప్రొఫెసర్ పి. సుజాత పాల్గొన్నారు. కాగా, డీసీఎంఎస్‌కు చెందిన అధ్యాపకులు బి.ప్రకాష్‌బాబు, ఎం.రాంజీ నాయక్, టి.సంతోష్పావనితో పాటు వి.జనార్ధనరావు (రిటైర్డ్ డీఏవో రాష్ట్ర ఆటిట్ శాఖ), ఎస్వీ రమణ (పరిపాలనా కార్యాలయం, బీఆర్ఏయూ)లను సభ్యులుగా నియమించారు.

పిల్లల స్థాయికి తగ్గట్టుగా బోధన

విశాలాంధ్ర-ఎచ్చెర్ల: పిల్లల స్థాయి కి తగ్గట్టుగా ఉపాధ్యాయుని బోధన ఉండాలని మండల విద్యాశాఖ అధికారి కారు పున్నయ్య అన్నారు. శనివారం ఎచ్చెర్ల పోలీస్ క్వార్టర్స్ లోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన స్కూల్ కాంప్లెక్స్ శిక్షణ తరగతులలో ఉపాధ్యాయుని ఉద్దేశించి ఆయన మాట్లాడారు. ప్రతీ విద్యార్థికి అర్థం చేసుకునే కెపాసిటీ ఉంటుందని దాన్ని గుర్తు ఎరిగి ఉపాధ్యాయులు బోధన సాగించాలన్నారు. కార్యక్రమంలో వమరవల్లి డైట్ లెక్చరర్ వై అప్పలనాయుడు బోధన అనుభవాలు నైపుణ్యాలు వాదన ప్రక్రియలు గురించి వివరించారు. కార్యక్రమంలో కాంప్లెక్స్ చైర్మన్ బి శ్రీరాములు, రిసోర్స్ పర్సన్స్ గా బి ధనుంజయ్ రావు, బల్లెడ రవి ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఉత్తమ సేవలందించిన ఎన్ఆర్ఈజీఎస్ సిబ్బందికి అభినందనలు

విశాలాంధ్ర-కవిటీ: మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకంలో జిల్లాస్థాయిలో ఉత్తమ సేవలు అందించిన కవిటీ మండలానికి చెందిన టెక్నికల్ అసిస్టెంట్ బల్లెడ శ్యామ్ సుందర్ రావు, ముద్దపు దివ్య, నెలవంక ఫీల్డ్ అసిస్టెంట్ లత కు పంద్రాగస్టు సందర్భంగా ఉత్తమ సేవ పురస్కారాలు అందుకున్నారు.వీరికి పిడి చిట్టిబాబు చేతుల మీదుగా ప్రశంసా పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ఏపీడి శ్రీనివాస్ రెడ్డి, ఎంపీడీవో సూర్యనారాయణ రెడ్డి, ఏవో శ్రీనివాసరెడ్డి, ఏపిఓ మోహన్, ఎంఎన్ఆర్ఇజిఎస్ సిబ్బంది అభినందనలు తెలియజేశారు.

రైతులకు రాయితీ పై ఎరువులు పంపిణీ

విశాలాంధ్ర-కవిటీ: మండలంలోని బెలగాం సచివాలయం పరిధిలో గల రైతు సేవా కేంద్రం వద్ద రైతులకు సర్పంచ్ ప్రతినిధి మద్దిలి ఈశ్వర్ రావు, ఎంపీటీసీ ప్రతినిధి సంతోష్ పట్నాయక్ ఆధ్వర్యంలో రైతులకి యూరియా పంపిణి కార్యక్రమం చేపట్టారు.ప్రభుత్వం అందజేస్తున్న ఎరువులు రైతులు సకాలంలో వినియోగించు కోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో అగ్రికల్చర్ అసిస్టెంట్ పవన్, వైసిపి కార్యకర్తలు, కూటమి నాయకులు, గ్రామస్తులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

డొక్కు బస్సులతో ప్రయాణికుల ఇక్కట్లు...

విశాలాంధ్ర-జలుమూరు: రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థకు చెందిన కొన్ని పాత బస్సులను రాత్రి వేళలో రద్దుచేసి కొత్త బస్సులు ఏర్పాటు చేయాలని పలువురు ప్రయాణికులు కోరారు. సుమారు మూడు దశాబ్దాల క్రితం కాలం నుండి ఉన్న బస్సులు నేటికీ ప్రయాణం సాగిస్తుండడంతో కొన్ని సందర్భాల్లో అవి మొరాయించి నిలిచిపోవడం ప్రయాణికులు ఆందోళన చెందుతున్నారు. పాతపట్నం నుండి శ్రీకాకుళం వెళ్లే పల్లె వెలుగు బస్సు సోమవారం రాత్రి సారవకోటలో మొరాయించింది. అందులో ప్రయాణికులు దిగి కాసేపు ఉన్నాక వెనుక మరో బస్సు వచ్చినందున వీరి ప్రయాణానికి ఎటువంటి ఇబ్బందులు కలగలేదని బస్సు లేకపోతే సమయం వృధా అవుతుందని కనుక అధికారులు పరిశీలించి రాత్రి వేళలో పాత బస్సులకు స్వస్తిఫలకాలని పలువురు ప్రయాణికులు కోరారు.

వృద్ధాశ్రమానికి భోజన వితరణ

విశాలాంధ్ర-సోంపేట : సోంపేట శ్రీశయన వీధిలో వెలసిన శ్రీజలంత్రపోలమ్మ తల్లి ఆలయంలో మాస సంక్రమణ వేడుకలు సందర్భంగా ఆలయ కమిటీ శనివారం సోంపేట సమీపంలో గల సీతయ్య ఫౌండేషన్ ఆధ్వర్యంలో గల వానప్రస్థాశ్రమంలో సేద తీరుతున్న వృద్ధులు, అనాథలు, చిన్నారులకు భోజన సౌకర్యం కల్పించారు. అమ్మవారి ఆలయంలో అన్నదానం చేపట్టి అందులో భాగంగా ప్రత్యేక క్యారేజీల ద్వారా వృద్ధాశ్రమానికి భోజనాలు అందించినట్లు కమిటీ ప్రతినిధులు తెలిపారు.

సోంపేటలో ఏపీయుడబ్ల్యూజె ఆవిర్భావ దినోత్సవం

విశాలాంధ్ర-సోంపేట : ఆంధ్రప్రదేశ్ యునియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ సంస్థ ఆవిర్భావ దినోత్సవం సోంపేటలో ఘనంగా జరిగింది. ఎపియుడబ్ల్యుజె జిల్లా ప్రతినిధి వెదుళ్ల తిరుపతిరావు ఆధ్వర్యంలో పలువురు జర్నలిస్టులు ఈ కార్యక్రమం లో పాల్గొన్నారు. ముందుగా ప్రభుత్వ సామాజిక ఆసుపత్రిలో జర్నలిస్టులు ఆసుపత్రి వైద్యులు డాక్టర్ దివాకర్ సమక్షంలో రోగులకు రొట్టెలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జర్నలిస్టులు మాట్లాడుతూ ఎపియుడబ్ల్యుజె అనేక దశాబ్దాలుగా జర్నలిస్టుల సంక్షేమం కోసం చేస్తున్న కృషిని అభినందించారు. అనేక సందర్భాల్లో ప్రభుత్వంతో పోరాడి న్యాయమైన డిమాండ్ల సాధనకు ఎపియుడబ్ల్యుజె చేస్తోన్న కృషి అమోఘమని అన్నారు. కార్యక్రమంలో పలువురు జర్నలిస్టులు పాల్గొన్నారు.

ఇంజనీరింగ్ విద్యార్థికి ఆర్థిక సహకారం

విశాలాంధ్ర-కవిటీ: ఇంజనీరింగ్ చదువుతున్న నిరుపేద విద్యార్థికి శ్రీ చింతామణి అమ్మవారి ట్రస్ట్ హైదరాబాద్ వారు ఆర్థిక భరోసా అందజేశారు. ఈ మేరకు కవిటీ చింతామణి ఆలయం వద్ద శనివారం కవిటి గ్రామానికి చెందిన పొల్లాయి జస్వంత్ వైజాగ్ అనిట్స్ లో ఇంజనీరింగ్ ప్రథమ సంవత్సరం చదువుతున్నాడు. ఈ విద్యార్థి ఫీజులు, హాస్టల్ ఫీజులు నిమిత్తం 50 వేల రూపాయలు నగదు ప్రోత్సాహకాన్ని కమిటీ సభ్యుల సమక్షంలో తల్లి హేమలత కు అందజేశారు.జస్వంత్ తండ్రి 7 సంవత్స రాలు క్రితం ప్రమాదంలో మరణించడంతో విద్యార్థికి మూడు సంవత్సారాలుగా శ్రీ చింతామణి అమ్మవారి ట్రస్ట్ హైదరాబాద్ వారు సహాయ సహకారం అందిస్తున్నట్లు ట్రస్ట్ సభ్యులు తెలిపారు.ఈ విద్యార్థి ఇంటర్ విశాఖపట్నం ఆదిత్యలో చదివి 96 శాతం మార్కులు సాధించాడు. ఈఏపీ సెట్ లో 13088 ర్యాంకు కైవసం చేసుకున్నాడు. ఈ కార్యక్రమంలో పాండవ చంద్రశేఖర్, ఆరంగి మదు, పోల్లాయు ఉమా మహేశ్వర రావు, బావన రవి, జల్లు శేషు, ఉమాపతి, నారాయణ, నర్సిపురం సత్య, శ్రీను, శ్రీ చింతామణి కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

ఐతమ్ విద్యార్థులకు శిక్షణ

విశాలాంధ్ర-టెక్కలి: ఆదిత్య ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ మేనేజ్మెంట్ ఇంజినీరింగ్ కళాశాల సిఎస్ఈ తృతీయ ఏడాది బిటెక్ విద్యార్థులకు ఎపిఎస్ఎస్ఎసి సిఎంఎస్ ఎక్సలెంట్ సెంటర్ ద్వారా 'ఎడబ్ల్యూఎస్-క్లౌడ్ కంప్యూటింగ్ పై 4 వారాల పాటు శిక్షణా తరగతులు నిర్వహిస్తున్నట్టు కళాశాల డైరెక్టర్ ప్రొఫెసర్ వివి నాగేశ్వరరావు శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. ఎడ్బ్యూఎస్-క్లౌడ్ ఈజ్ ఎమర్జింగ్ టెక్నాలజీ, వైడ్ రేంజ్ ఆఫ్ కంపెనీస్ యుటిలైజేషన్ బేస్ సర్వీసెస్, క్లౌడ్ టెక్నాలజీ హేజ్ నంబర్ ఆఫ్ బెనిఫిట్స్ ఫర్ డెవలపింగ్ ది వెబ్ అప్లికేషన్స్ వంటి అంశాలపై ఎపిఎస్ఎస్ఓసి ట్రైనర్ అనిల్ కుమార్ తర్ఫీదు ఇస్తున్నట్టు డైరెక్టర్ పేర్కొన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎఎస్ శ్రీనివాసరావు, హెచ్ఓడి డాక్టర్ వై రమేష్, ఎపిఎస్ఎస్ఎసి స్పోక్ డాక్టర్ బి రామారావులతో పాటు సిఎస్ఈ విభాగ కో-ఆర్డినేటర్లు జి.సూర్యపవన్, బి.అనూషలు ఈ శిక్షణా తరగతులను పర్యవేక్షిస్తున్నారని డైరెక్టర్ ప్రొఫెసర్ వివి నాగేశ్వరరావు తెలిపారు.

కళాశాలకు జాతీయస్థాయిలో గుర్తింపుపై హర్షం

విశాలాంధ్ర-టెక్కలి : ఆదిత్య ఇంజనీరింగ్ కళాశాలకు జాతీయస్థాయిలో గుర్తింపు రావడంపై ఏపీ నిరుద్యోగ పోరాట సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తలసముద్రం సూర్యం శనివారం హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్ఐఆర్ఎఫ్ ర్యాంకుల్లో మెరుగైన స్థానాన్ని దక్కించుకుందని, 201 నుంచి 300 మధ్యలో ర్యాంక్ రావడం పై విద్యార్థి యువజన సంఘాల జేఏసీ నాయకులు సూర్యం, యాదగిరి, విగ్నేష్ హర్షం వ్యక్తం చేస్తూ, ఇంజనీరింగ్ కళాశాల వలన చాలామంది నిరుద్యోగులకు, ఉద్యోగ అవకాశాలు కల్పిస్తూ, ప్రత్యక్షంగా పరోక్షంగా సుమారు వెయ్యి కుటుంబాలుకు ఉపాధి కలుగుతుందని అన్నారు. మన టెక్కలి ప్రాంతంలో ఆదిత్య ఇంజనీరింగ్ కళాశాల ఉండడం గర్వించదగిన విషయమని ఆయన అన్నారు.

ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు నగదు ప్రోత్సాహకాలు

విశాలాంధ్ర-కవిటీ: మండల కేంద్రంలో గల స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 2023-24 విద్యా సంవత్సరంలో జరిగిన ఎస్ ఎస్ సి పరీక్ష లలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు కవిటి గ్రామానికి చెందిన విశ్రాంత బోటని లెక్చరర్ ప్రగడ వెంకట రమణ నగదు ప్రోత్సాహకాలను అందజేశారు. ఈ సందర్భంగా కవిటి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 10వ తరగతిలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులు నెయ్యల చరణ్ కు 3 వేల రూపాయలు, తామాడ అతుల్ భరద్వాజ్ 2 వేల రూపాయలు,పిరియ సాత్విక వెయ్యి రూపాయలు, ఎస్ దేవరాజు వెయ్యి రూపాయలు, బిటి మణికంఠ వెయ్యి రూపాయలు,జి కొండలరావు వెయ్యి రూపాయలు నగదు ప్రోత్సాహకాలను ప్రగడ వెంకటరమణ చేతుల మీదుగా విద్యార్థులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం బెందాళం మల్లేశ్వరరావు, ఉపాధ్యాయ సిబ్బంది వాసుదేవరావు, జానకి రామ్, పి బి కే శర్మ,జి ప్రకాష్, దీనారావు, పాఠశాల తల్లిదండ్రుల కమిటీ చైర్మన్ బిటి మోహనరావు తదితరులు పాల్గొన్నారు.

నియోనాటల్ 108 ఆకస్మిక తనిఖీ

విశాలాంధ్ర-టెక్కలి : ఆంధ్రప్రదేశ్‌లో నవజాతి శిశువుల కొరకు ప్రవేశపెట్టిన నియోనటల్ 108 పనితీరును పరిశీలించుటకు శనివారం టెక్కలి డివిజన్ ఆపరేషన్ ఎగ్జిక్యూటివ్ రంగప్రసాద్ టెక్కలిలో వున్న నియోనటల్ 108 ను ఆకస్మిక తనిఖీ చేశారు. వెహికల్ లో ఉన్న పరికరాలు, మందులు, మరియు రికార్డులను పరిశీలించారు. జిల్లా నలుమూలల్లో వున్న పేద ప్రజలకు 108 సేవలు సక్రమంగా అందాలని, సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలని 108 సిబ్బంది ఈయంటి పూజారి శ్రీనివాస రావు, పైలట్ మూగి దుర్గరావు లకు సూచించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీకాకుళం జిల్లాలో ఉన్న ప్రజలందరూ ఈ నియోనటల్ 108 సేవలను సక్రమంగా వినియోగించుకోవాలని సూచించారు.

ఆడపిల్లల చదువుతో సమాజాభివృద్ధి : ఎమ్మెల్యే రవికుమార్

విశాలాంధ్ర-ఆమదాలవలస: సమాజాభివృద్ధికి ఆడపిల్లలు చదువు ఎంతో ఉపయోగ పడుతుందని ఎమ్మెల్యే కూన రవికుమార్ అన్నారు. శనివారం తాళ్లవలస కస్తూరిబా పాఠశాలను పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యాభివృద్ధికి ప్రభుత్వం ఎంతో ప్రాధాన్యత ఇచ్చిందని తెలిపారు. అందులో భాగంగానే కేజీబీవీ పాఠశాలల అభివృద్ధి కోసం కోటి 25 లక్షల రూపాయలు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మంజూరు చేశారని దీంతో పాఠశాల అభివృద్ధి సాధ్య పడుతుందన్నారు. కేజీబీవీఆము దాలవలసకు 60.74 లక్షలు, పొందూరు కు 44.30 లక్షలు, బూర్జ కేజీబీవీ పాఠశాలకు కంప్యూటర్ రూమ్ నిర్మాణానికి 18.50 లక్షల మంజూరయ్యే అన్నారు. గత పాలకులు విద్యా విధానాన్ని సమూ లంగా నాశనం చేశారని, ప్రస్తుత కూటమి ప్రభుత్వం పునః నిర్మాణాన్ని చేపడుతున్నట్లు వివరిం చారు. పిఎఫ్ఓ కే రేణుక రాణి మాట్లాడుతూ బాలికలపై అఘా యిత్యాలు లైంగిక వేధింపులు జరుగుతున్న సమయంలో అప్ర మత్తంగా ఉండాలని అవగాహన కల్పించారు. పాఠశాల అభివృద్ధికి తెలుగుదేశం పార్టీ కట్టుబడి ఉంద ని రవికుమార్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కేజీబీవీ లో ఉపా ధ్యాయులు పాల్గొన్నారు.

ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మెరుగైన వైద్య సేవలు అందించాలి

- ఎంపీపీ, ఆసుపత్రి అభివృద్ధి కమిటీ చైర్మన్ కడియాల పద్మ ప్రకాష్

విశాలాంధ్ర-కవిటి : ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని కవిటి మండల ఎంపీపీ, ఆసుపత్రి అభివృద్ధి కమిటీ చైర్మన్ కడియాల పద్మ ప్రకాష్ అన్నారు. ఈ మేరకు శనివారం మండలంలోని బోరివంక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం అభివృద్ధి కమిటీ సమావేశం ఎంపీపీ కడియాల పద్మ ప్రకాష్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం కు అవసరమైన పరికరాలను కొనుగోలు చేయాలని తెలిపారు.గ్రామాలలో వ్యాధులు ప్రబలకుండా ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సూర్యనారాయణ రెడ్డి, తహసిల్దార్ బి మురళీమోహన్, వైద్యులు తేజ వెంకటేష్, వైస్ ఎంపీపీ పూడి నేతాజీ, బోరివంక, బెజ్జిపుట్టుగ సర్పంచులు బి శ్రీరాం ప్రసాద్, ఎస్పీ నారాయణస్వామి, వైద్య సిబ్బంది, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

వీరబ్రహ్మేంద్రస్వామి ఆధ్వర్యంలో శ్రావణ పౌర్ణమి పూజలకు ఏర్పాటు

విశాలాంధ్ర-జలుమూరు : శ్రావణ పౌర్ణమి సందర్భంగా సోమవారం సారవకోట మండలం కిన్నెర వాడగ్రామంలో కొలువైవున్న శ్రీమద్విరాట పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయ ప్రాంగణంలో శ్రావణి పౌర్ణమి పర్వదినాన్ని ఘనంగా జరిపేందుకు అందరు సహకారంతో ఆలయ ప్రధాన అర్చకులు కే సిద్దయ్య స్వామి అన్ని ఏర్పాట్లు చేస్తున్నారు. తెల్లవారుజామున స్వామివారికి ప్రత్యేక పూజలు సత్సంగ కార్యక్రమం ముందుగా గోమాతను ప్రత్యేక పూజలు పలువురు వక్తలు ఆధ్యాత్మిక ప్రసంగాలు మధ్యాహ్నం స్వామి వారి తెలంగాణలో అన్నప్రసాద కార్యక్రమం జరుగుతుందని సిద్దయ్య స్వామి తెలిపారు. పలువురు భక్తులు పాల్గొని స్వామి వారి ఆశీస్సులు అందుకుంటారని సిద్దయ్య స్వామి కోరారు.